www.aiche.org/ccps

Process Safety Beacon — 10 Year Anniversary

http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx

**Messages for Manufacturing Personnel**

This issue sponsored by ioMosaic
www.iomosaic.com

# ఒకే సంఘటన - మూడు బికాన్ సమాచార సంచికలు

నవంబర్ 2011

## ఇవే కాకుండా ఇంకా ఎన్నో ఉండి ఉండవచ్చు





మీరు "బికాన్"ను నిరంతంగా చదివే వారైతే, ఈ ఎడమవైపు ఉన్న చిత్రాన్ని తేలికగా గుర్తుపట్టగలరు. పై చిత్రం సన్‌రే, టెక్సాస్‌లో ఫిబ్రవరీ 16వ తేదీ 2007 అయిల్ రిఫైనరీలో సంభవించిన అగ్ని ప్రమాదము గురించి తెలియజేస్తుంది. ఈ రెండవ చిత్రంలో ప్రమాదము వల్ల సంభవించిన నష్టాన్ని సూచిస్తోంది. ముగ్గురు సిబ్బందికి గాయాలు అయినవి. ఈ సంఘటన మూడు బికాను సమాచార సంచికలకు అధారము. దాని వలన ఈ క్రింది పాఠాలు నేర్చుకున్నాం.

✓ **అక్టోబరు 2008** "గడ్డకట్టిన నీరు వలన పైపు చీలి "అగ్ని ప్రమాదానికి దారితీసింది".
✓ **మే 2010** "అగ్ని నిరోధక లేపనాలు భవన పునాదులకు రక్షణ కవచం".
✓ **సెప్టెంబరు 2011** : " వాడకలో లేని పరికరాల వల్ల సంభవించు ప్రమాదాలు".

ఈ ఒక్క సంఘటన నుండి ఎన్నో విషయాలను నేర్చుకోవచ్చు.

వేలెరో రిఫైనరీలో జరిగిన ప్రొపేన్ అగ్ని ప్రమాదాల గురించి అన్ని వివరాలను www.csb.gov నుండి తెలుసుకోండి.





October 2008



May 2010



September 2011

### బికాన్ సమాచార సంచిక మొదలై 10 సంవత్సరాలు

బికాన్‌కు సమాచార సంచిక మొదలై పది సంవత్సరాలు నిండినది. నవంబర్ 2001తో ప్రారంభించిన ప్రయాణం, ప్రపంచ వ్యాప్తంగా కలిగిన ఉత్పత్తి కర్మాగారముల యొక్క ఉద్యోగుల భద్రతను తెలియ జరుస్తూ, క్రమంలో అన్ని భాషలలోకి అనువదింపబడతూ, అత్యంత ఆదరణను సంతరించుకొంది. ప్రస్తుతం 21,000 మంది ప్రత్యక్షంగా ఇ-మెయిల్ ద్వారా సమాచారం అందచేయబడుతోంది. సి.సి.పి.ఎస్. అందరికీ అనగా మెంబర్ సంస్థలకు, బికాన్ స్పాన్సర్లకు బికాన్ కమిటీ, మరియు 40 మంది స్వచ్ఛంద అనువాద కర్తలకు, కృతజ్ఞతలు తెలుపుతూ, వారందించే సేవల ద్వారానే ఈ విలువైన భద్రతా సమాచారము, ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి కర్మాగారాలకు అందించి, తద్వారా భద్రతను పెంపొందించుటకు దోహదపడింది.

### మీకు తెలుసా ?

- ప్రతీ సంఘటన నుండి, ప్రతీ తప్పిపోయిన ప్రమాదము నుండి ఎన్నో కొత్త విషయాలను తెలుసుకోవచ్చు.
- ప్రతీ సంఘటనకి బలమైన అనేక మూలకారణాలు ఉంటాయి.
- ప్రతీ సంఘటనకు అనేక పరోక్ష కారణాలు ఉండవచ్చును.

కొన్ని ఉదాహరణలు :- రక్షణ పనిముట్లు పనిచేయకపోవడం, లేదా షట్ డౌన్ పరికరములు పనిచేయకపోవడం; నియంత్రణ చేసే సిస్టమ్స్ పనిచేయకపోవడం, ప్లాంటు అత్యవసర స్థితిని నియంత్రించే పద్ధతిలో లోపాలు, అత్యవసర పరిస్థితులలో వినియోగించే పరికరములు మరియు పద్ధతి పనిచేయకపోవడం.

- జరిగిన సంఘటనను కప్పిపుచ్చితే, దానివలన అనేక నష్టాలు కలగడంతోపాటు, ఏమీ నేర్చుకోలేము.

### మీరు ఏమి చేయాలంటే?

- సంఘటనలను, తృటిలో తప్పిన ప్రమాదాలను గుర్తించడం నేర్చుకోండి- ఈ రెండింటిని నమోదు చేసి, నిశితంగా అధ్యయనం చేయండి!
- మీరు ఏదైనా సంఘటనను అధ్యయనం/పరిశోధన చేసే టీమ్‌లో ఉంటే- ఆసంఘటనకు దారితీసిన పరిస్థితులను, మూలకారణాలను పరోక్ష కారణాలను కూలంకశంగా పరిశీలించండి, తద్వారా అసలు విషయాన్ని అవగాహన చేసుకోగలుగుతారు.
- మీరు ఏదైనా సంఘటనపై రిపోర్టును చదువుతున్నప్పుడు, లేదా బికాన్ సమాచారాన్ని చదువుతున్నప్పుడు నేర్చుకున్న విషయాలను మీ కర్మాగారములలో గల పరిస్థితులకు ఎంత వరకు ఉపయోగపడతాయో తెలుసుకోండి. ఇక్కడ నేర్చుకున్న విషయాలను మీ కర్మాగారములో అమలుపరచండి.
- బికాన్‌లో పొందుపరచిన సంఘటన గురించి మరిన్ని విషయాలను సేకరించడానికి ప్రయత్నించండి.

**ప్రతి సంఘటనను అన్ని కోణాల నుండి అధ్యయనం చేసి దానికి గల మూలకారణాన్ని అన్వేషించండి.**

AIChE © 2011. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for the purpose of resale by anyone other than CCPS is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

The Beacon is usually available in Arabic, Afrikaans, Chinese, Danish, Dutch, English, French, German, Greek, Gujarati, Hebrew, Hindi, Italian, Japanese, Korean, Malay, Marathi, Norwegian, Persian, Polish, Portuguese, Romanian, Russian, Spanish, Swedish, Tamil, Telugu, Thai, Turkish, and Vietnamese.